

నవభూమి

జిల్లా అనుబంధం

10 సెప్టెంబర్,2024 మంగళవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in





## ఏఐటియుసికి గుర్తింపు పత్రం అందజేసిన యాజమాన్యం

- సమస్యల పరిస్కారంకోసం అన్నిస్థాయిల్లో చర్చలు జరపాలి
- యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థలోగుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఎనిమిది నెలల తర్వాత యాజమాన్యం ఎట్టకేలకు గుర్తింపు సంఘంగా గెలుపొందిన ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి బృందానికి గుర్తింపు పత్రాన్ని అందించింది. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుర్తింపు పత్రాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుతో పాటు యూనియన్ అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమిరాజ్ కుమార్ లకు సింగరేణి సి అండ్ ఎం డి బలరాం అందజేశారు. గుర్తింపు పత్రం అందించిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఏఐటియుసికి గుర్తింపు పత్రం ఇవ్వడంతో భాధ్యత తీరినట్లు కాకుండా కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం గుర్తింపు సంఘంతో అన్ని స్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వై.వి.రావు, ఎల్ ప్రకాశ్, కే.స్వామి, కందుకూరి రాజారత్నం, ఆరెల్లి పోషం, పదకొండు ఏరియాల సెంట్రల్ ఆఫీస్ బేరర్సుతో పాటు బ్రాంచి కార్యదర్శులు పాల్గొన్నారు.

## డీవీకి అరుదైన గౌరవం

- 16వ ఆర్థిక సంఘ సమావేశంలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి సూచనలు
- ఇల్లెందు చైర్మన్ డీవీకి దక్కిన అరుదైన అవకాశం
- హైదరాబాద్ ప్రజా భవన్‌లో జరిగిన 16 ఆర్థిక సంఘ సమావేశం






**ఇల్లెందు టౌన్ సెప్టెంబర్ 9 (పసుమర్తి లక్ష్మణరావు / నవభూమి ప్రతినిధి):** ప్రజా భవన్ నందు సోమవారం నిర్వహించిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధుల సమావేశంలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ యొక్క సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుండి ఐదుగురు మేయర్లకు, 10 మంది మున్సిపల్ చైర్మన్లకు మాత్రమే అందిన ఆహ్వానం అందింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పదవ ఆర్థిక సంఘ చైర్మన్ అరవింద్ పంగారియ, ఆర్థిక సంఘ ఫైనాన్స్ సభ్యులు, సీడీఎం కమిషనర్ వీపి గౌతమ్, జిహెచ్ఎంసి కమిషనర్, హైడ్రా కమిషనర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఫైనాన్స్ సభ్యులు మాట్లాడుతూ 16 ఫైనాన్స్ నిధులు మున్సిపాలిటీలకు ఏ విధంగా కేటాయిస్తే బాగుంటుందోనని పలువురుని అడిగారు. అడిగిన క్రమంలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రేడ్ సి మున్సిపాలిటీలో ఎదుర్కొంటున్న సమస్యలపై సమస్యలు లేవనెత్తారు. ముఖ్యంగా రాష్ట్ర జిఎస్టిపి కంటే జనాభా ఆధారంగా 16 ఆర్థిక సంఘం గ్రాంట్ ను విడుదల చేయడం వలన సీ గ్రేడ్ మున్సిపాలిటీలో ఏ విధంగా నష్టపోతున్నాయో తెలియజేశారు . మున్సిపాలిటీలో కొత్త అసెస్మెంట్ లకు అభివృద్ధికి ఎటువంటి అవకాశం లేదు, ఎందుకంటే పట్టణ స్థానిక సంస్థ యొక్క మొత్తం ల్యాండ్ స్కేల్ను కోల్ ఇండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన ఎస్ ఎస్ సి సంస్థ లీజుకు తీసుకుంది. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలతో పోల్చినప్పుడు ఈ మున్సిపాలిటీకి 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయింపు చాలా తక్కువగా ఉంది. ఈ కొద్ది నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అవకాశం చాలా తక్కువ ఉందని తెలిపారు. కాబట్టి రాష్ట్ర జిఎస్ డిపి కంటే పన్ను వసూలు 100 శాతం దాటిన మున్సిపాలిటీలకు ఈ గ్రాంట్ ను విడుదల చేయడం వలన ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. 15 ఫైనాన్స్ కమిషన్ వారు విడుదల చేసిన నిధులను హరితహారం, డీఆర్సీసీ మెయింటెనెన్స్ కు సంబంధించిన జీతభత్యాలు చెల్లించుటకు అవకాశం కల్పించాలని కోరారు. 16 ఆర్థిక సంఘం మార్గదర్శకాలతో ద్రవ వ్యర్థాల నిర్వహణ కింద మున్సిపాలిటీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి నిధులు కేటాయించడం గురించి మాట్లాడారు. అనంతరం సిడిఎంబి కమిషనర్ విపి గౌతమ్ కి చిన్న మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు జీతభత్యాలు చెల్లించడంలో నిధులు సరిపోక అనేక మున్సిపాలిటీలు ఇబ్బంది పడుతున్నాయని, వాటిని గమనించి సంవత్సరానికి జీతాలు చెల్లించుటకు సపరేట్ గ్రాంట్ సిడిఎంఏ నుండి విడుదల చేయాలని కోరారు.

## ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- వైరా రిజర్వాయర్ లోతట్టు ప్రాంతాలు, మున్సిపాలిటీ లోని వరద ముంపు గురైన కాలనీలను పరిశీలించిన కలెక్టర్
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం/ వైరా, నవభూమి, సెప్టెంబర్ 9:** ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో వైరా రిజర్వాయర్ లోతట్టు ప్రాంతాలు, మున్సిపాలిటీ లోని నాలుగో వార్డ్ లో వరద ముంపు గురైన కాలనీలను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. వరద ముంపు ప్రాంత వాసులతో మాట్లాడారు. రిజర్వాయర్ ను ఆనుకొని ఉన్న రాజీవ్ నగర్ కాలనీ రిజర్వాయర్లో తెప్పపై ప్రయాణించి కాలనీలోని సహాయక చర్యలను కలెక్టర్ పరిశీలించారు. వరద తగ్గేవరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉండాలని అన్నారు. అధికారులు, సిబ్బంది సూచనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వసతి గృహంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో సౌకర్యాలు మంచిగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వర్షాలు పడుతున్నట్లు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉందని, నిర్లక్ష్యంగా ఉండవద్దని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ వేణు, రెవెన్యూ అధికారులు, మండల అధికారులు తదితరులు ఉన్నారు.



## సర్టిఫికెట్ల జారీకి చర్యలు

- వరదల వల్ల సర్టిఫికెట్లు, విలువైన డాక్యుమెంట్లు పోగొట్టుకున్న వారికి
- నా ఖమ్మం కోసం నేను కార్యక్రమంలో సర్టిఫికెట్ల జారీకి చర్యలు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

8



**ఖమ్మం నగరం, నవభూమి, సెప్టెంబర్ 9:** ముంపు ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల వల్ల సర్టిఫికెట్లు, విలువైన డాక్యుమెంట్లు పోగొట్టుకున్న వారికి లినా ఖమ్మం కోసం నేనులి కార్యక్రమంలో భాగంగా సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సర్టిఫికెట్ల జారీకి చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో సామాగ్రితో పాటు, సర్టిఫికెట్లు, పత్రాలు పోగొట్టుకున్న ముంపు ప్రాంతాల వారికి సర్టిఫికెట్ల, పత్రాల జారీకి పకడ్బందీ కార్యాచరణ చేపట్టనున్నట్లు అన్నారు. ఇట్టి ప్రక్రియ నిమిత్తం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధి మినహాయించి, గ్రామీణ ప్రాంతాలు, సత్తుపల్లి, వైరా, మధిర పట్టణ ప్రాంతాల్లో 72 బృందాలను ఏర్పాటుచేశామన్నారు.

# చింతిర్యాల కాలనీ అంగన్ వాడి కేంద్రంలో పోషణ పక్షం







**అశ్వాపురం సెప్టెంబర్ 9 నవభూమి:** అశ్వాపురం మండలం చింత్రియాల గ్రామంలో పోషణ పక్షంలో భాగంగా సోమవారం బుర్గంపహడ్ ప్రాజెక్టు అశ్వాపురం సర్కిల్ చింతిర్యాల కాలనీ అంగన్ వాడి కేంద్రం నందు గర్భిణీలకు, కిశోర బాలికలకు అనీమియా గురించి ఆ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయటం జరిగింది. దీనిలో భాగంగా పోషకాహార రాలను తీసుకోవడం గురించి వారికి తెలియజేసినారు. ఆకుకూరలు, పండ్లు, క్యారెట్, బీట్ రూట్ మల్టీ విటమిన్స్ లాంటి ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ ప్రమీల మొక్కలను అంగన్వాడీ కేంద్ర ఆవరణలో నాటినరు అదేవిధంగా పోషకాహార ఎగ్జిబిషన్ ని ఏర్పాటుచేసి తల్లులకు, గర్భిణీ, బాలింతలకు కిషోర బాలికలకు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి ఎటువంటి ఆహారం తీసుకోవాలి అని సిడిపిఓ ప్రమీల వారికి వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సఖి సెంటర్ నుండి రూపా, స్వాతి సూపర్వైజర్లు సావిత్రి, సక్కుబాయి, అంగన్వాడి కార్యకర్తలు అరుణ కుమారి, నారాయణమ్మ, మంగతాయి, ఆశ వర్కర్ ప్రశాంతి, ఆయా కాంతమ్మ, తల్లులు బాలింతలు గర్భిణీలు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఆళ్లపల్లి మండలంలో భారీ వర్షం



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 9 నవభూమి:** మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షంకు కిన్నెరసాని జల్లేరు, కోడెల వాగులు వాగులు ఉధృతంగా ప్రవహించాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకల నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అంతర్గత రహదారులు బురదమయంగా మారాయి. గతవారం రోజులుగా కురుస్తున్న వర్షానికి జనజీవనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని బొడైకుంట గ్రామానికి చెందిన పాయం ఈశ్వర్ ఇంటి గోడ కూలిపోయింది. దీంతో నిరుపేద కుటుంబం ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం చేయాలని కోరుతున్నారు




# జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యన్. విజయలక్ష్మి



**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 9:** ప్రజా కవి, స్వాతంత్ర సమరయోధుడు కాళోజి నారాయణరావు దేశ ప్రజలందరికి ఆదర్శప్రాయుడని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని మూల పోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కాళోజి నారాయణ రావు 110వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కాళోజి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకోవడం నిజంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గొప్పవరమని కొనియాడారు. సత్యగ్రహ్ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని అనుభవించారన్నారు. నిజాం ప్రభుత్వాన్ని గడగడ లాడించిన వ్యక్తి కాళోజి అని తెలంగాణలో అక్షర జ్యోతిని వెలిగించాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తుని స్థాపించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.అందరి గోడవని నా గొడవగా భావించి ఎదురించే తత్వాన్ని నేర్పిన గొప్ప మనసున్న వ్యక్తి కాళోజి నారాయణ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర విముక్తి కోసం పరితపించిన వ్యక్తి కలం నుండి జాలువారిన ప్రతి అక్షరం ఉద్యమస్ఫూర్తిని నింపిందని తెలిపారు. అన్యాయాన్ని ఎదిరించేవాడు నాకు నిజమైన ఆరాధ్యుడని , ఒక సిరా చుక్క లక్షల మెదళ్లకు కదలిక అని తన కవిత్వం ద్వారా చాటిన చెప్పిన గొప్ప వ్యక్తి అని, కాకతీయ యూనివర్శిటి గౌరవ డాక్టరేటుతో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చి సత్కరించిందన్నారు. వారి యొక్క అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచపోటీ, వకృత్వ పోటీ, ఏకపాత్రాభినయం, క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల్ని అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు, సీనియర్ ఉపాధ్యాయులు డియస్. నాగేశ్వర రావు, బి.శోభన్, కె.శ్యామలమ్మ, బి.రవి, ఆర్.శ్యాంసుందర్ రావు,వి.రమేష్, ఎం. చందర్రావు, డి. వెంకటరమణ, హరియా, ఏఎన్ఎం సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

## ■ 17న అమరవీరుల సభ



**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 9:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 నుంచి 17 వరకు జిల్లాలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 11న ఖమ్మల పాత బస్టాండ్ వద్ద గల గిరిప్రసాద్ విగ్రహం వద్ద నివాళులర్పించడం, చిమ్మపుడి, పాపటపల్లి గ్రామాల్లో కామ్రేడ్ రజబ్లీ విగ్రహం వద్ద నివాడులర్పించడం జరుగుతుందని పోటు ప్రసాద్ తెలిపారు. ఈనెల 13న ఖమ్మం రూరల్ మండలం యం.వెంకటాయపాలెం గ్రామంలో కామ్రేడ్ గంగవరపు శ్రీనివాసరావు విగ్రహం వద్ద నివాళులర్పించడం, తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణిలో కామ్రేడ్ చానా వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద, నేలకొండపల్లిలో కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య స్తూపం వద్ద, ముదిగొండ మండలం గోకినేపల్లిలో కామ్రేడ్ మచ్చా వీరయ్య, కామ్రేడ్ యర్రమనేని వెంకటనర్సయ్య స్తూపాల వద్ద నివాళు లర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 14న చింతకాని మండలం పొద్దుటూరులో కామ్రేడ్ తాళ్లపల్లి రాములు విగ్రహం వద్ద ఇతర అమర వీరుల స్తూపాల వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. బోనకల్ మండలం గోవిందాపురంలో బదుగురు అమర వీరుల స్తూపం వద్ద, చిరునోముల గ్రామంలో కామ్రేడ్ రావెళ్ల జానకి రామయ్య స్తూపం వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 18న బోనకల్ మండలం బ్రాహ్మణపల్లిలో అమర వీరుల స్తూపం వద్ద, మధిరలోని కామ్రేడ్ వాసిరెడ్డి వెంకటపతి స్తూపం వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 16న తనికెళ్లలో కామ్రేడ్ గడల సీతారామయ్య స్తూపం వద్ద, కొణిజర్ల మండలం కేంద్రంలో కామ్రేడ్ దొండపాటి వెంకటయ్య స్తూపం వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 17న ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో తెలంగాణ సాయుధ పోరాట అమర వీరుల జిల్లా సభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వారోత్సవాల్లో జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, ఆయా ప్రాంతాలలోని నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పోటు ప్రసాద్ తెలిపారు

# మధ్యాహ్నా భోజన కార్మికులను కాపాడండి

## ■ అధికారులకు వినతి పత్రం అందించిన మధ్యాహ్నా భోజన కార్మికులు



**బూర్గంపాడు సెప్టెంబర్ 9 నవభూమి:** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నాం భోజన వంట కార్మికుల కోరికలను తీర్చండి అంటూ బూర్గంపాడు మండల మధ్యాహ్నా భోజన వంట కార్మికులు సోమవారం మండల కేంద్రంలో నిరసన చేపట్టి విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి మధ్యాహ్నా భోజనం వంటను వండుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని అలాంటి భోజనాన్ని అందిస్తున్న కార్మికులు ఇప్పుడు వేతనాల ఇబ్బందితో కన్నీరు పెట్టుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల పెంచాలని ఎన్నిసార్లు ప్రభుత్వాలకి మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కారం లభించలేనందున త్వరలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. 22 సంవత్సరాల క్రితం పాఠశాలల్లో మధ్యాహ్నా భోజనం పథకం ప్రారంభించిన రోజు నుండి నేటి వరకు మధ్యాహ్నాం భోజనాన్ని తయారు చేస్తున్నామని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన వదిలి వేయలేదని తెలిపారు. నెలకు వెయ్యి రూపాయల జీతంతో మొదలయి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ అయాంలో పలు ధర్నాల రూపంలో 2000కు పెంచి ప్రతి నెల అందించే వారని ఆన్నారు. అప్పటినుండి గ్రామాల్లో చిన్నాచితక కారణాలతో డ్వాక్రా గ్రూపుల పేరుతోని కార్మికులను తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారని వంట కార్మికుల సమస్యల ప్రభుత్వానికి పూర్తిగా అవగాహన ఉన్నందున న్యాయమైన కోరికలు పరిష్కరించి రాష్ట్రంలో ఉన్న 54,200 మంది వంట కార్మికుల కు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ప్రధానంగా సెంట్రల్ లైజడ్ కిచెన్ విధానం ద్వారా పాఠశాల వంట కార్యక్రమాన్ని ప్రైవేటు సంస్థకు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలని దాని వలన రాష్ట్ర వ్యాప్తంగా 54,200 మంది వంట కార్మికులు రోడ్డున పడాల్సి వస్తుందని గుర్తు చేశారు. వంటలు చేయడానికి ఎవరూ రాని రోజులలో ధైర్యం చేసి వంట కార్మికులుగా గత 22 సంవత్సరాలుగా వంటలు చేస్తూ జీవిస్తున్న వారి సర్వీస్ దృష్ట్యా రాష్ట్రంలో ఎవరిని తొలగించకుండా జీవో తీసి వంట కార్మికులు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వంట కార్మికులకు పదివేల వేతనం చెల్లించేందుకు కృషి చేయాలని అన్నారు. కోడిగుడ్డు ప్రభుత్వ సరిపడా చేసే విధానంను అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇస్తున్న మెనూ చార్జీలు సరిపోవడం లేనందున మెనూ చార్జీలు 25 రూపాయలకు పెంచాలని అదేవిధంగా గ్యాసు వంట సరుకులు మొత్తం ప్రభుత్వమే సరుప్రా చేసే విధంగా ప్రయత్నం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. కోడుగ్రుడ్లు, రాగిజావ, అల్పారం సంబంధించిన ఐదు నెలల నుండి పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని నిత్యవసర సరుకులు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో తమ సమస్యలపై స్పందించి న్యాయం చేయగలరని కోరుతున్నాము. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని తలపెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వంట కార్మికుల అధ్యక్షురాలు ఆకుల పద్మావతి, సెక్రెటరీ ధారావత్ బుజ్జి, ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**టేకులపల్లి సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిథి:** టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి గొల్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. యాసారపు మురళి, శివనాధుల సందీప్, వాంకుడోత్ వెంకటేష్, బానోతు రిక్కీలు చెక్కులు తీసుకున్నారు. మండలంలో పలు గ్రామపంచాయతీల్లో కూడా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, నాయకులు కోరం సురేందర్, బుర్ర ధర్మయ్యగౌడ్, ఈది గణేష్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు బండ్ల రజిని, యాసారపు నరసయ్య గౌడ్, కుంజ పోశాలు, మధురెడ్డి, యాసారపు మధుసూదన్ గౌడ్, ధారావత్ హరినాయక్, రాంజీ నాయక్, సర్దార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రక్కును ఢీకొన్న ఆర్టీసీ లహరి బస్సు




**ఏన్కూరు, నవభూమి, సెప్టెంబర్ 9 :** ఆగి ఉన్న ట్రాక్టర్ టక్కును ఆర్టీసీ లహరి బస్సు ఢీకొన్న సంఘటన మండల పరిధిలోని గార్లవొడ్డు గ్రామ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం క్రషర్ మిల్ నుండి డస్ట్ లోడుతో వెళుతున్న ట్రాక్టర్ టైర్ పేలటంతో ట్రాక్టర్ యజమాని ట్రాక్టర్ ట్రక్కును యజమాని రోడ్డు పక్కన నిలిపి వెళ్లారు. ఇదే క్రమంలో సోమవారం తెల్లవారుజామున భద్రాచలం నుండి ఆర్టీసీ లహరి బస్సు మియాపూర్ వెళుండగా గార్లఒడ్డు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఆగి ఉన్న ట్రాక్టర్ టక్కును ఢీకొంది. ఆర్టీసీ బస్సులో 17 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఐదురికి స్వల్ప గాయాలయ్యాయి. పెద్ద శబ్దం రాగానే ప్రయాణికులు ఒకసారిగా ఉలిక్కిపడ్డారు. సంఘటన స్థలాన్ని ఏన్కూరు ఎస్సై బాదావత్ రవి పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మహేష్ కుమార్ నియామకం పట్ల హర్షం



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 9:** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం కావడం పట్ల గార్ల గౌడ్ కులస్తులు సోమవారం హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్లో మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు తోడేటి శ్రీను గౌడ్, సమ్మయ్య గౌడ్,నాయకులు తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, మండ రవి గౌడ్, తోడేటి విజయ రాముడు గౌడ్, మోత్కూరి వెంకట రాజ్యం, రాంబాబు, రాము గౌడ్, రంజిత్, కుమార్ గౌడ్, పాల్గొన్నారు.

## మిట్టగూడెం గురుకులం డిగ్రీ కళాశాలలో

# కాళోజీ నారాయణరావు 111వ జయంతి






**అశ్వాపురం సెప్టెంబర్ 9 నవభూమి:** ఒక్క సిరా చొక్కా లక్ష మెదళ్లకు కదిలికనీ, కలం అక్షరం యొక్క గొప్పదనాన్ని ప్రజలకు చాటిచెప్పిన గొప్ప యోధుడు కాళోజి నారాయణ రావు అని అశ్వాపురం మండలం మిట్టగూడెం గురుకులం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం మిట్టగూడెం గురుకులం డిగ్రీ కళాశాలలో కాలోజీ నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలనశైలి పుట్టక చావులే కాకుండా బతుకంతా తెలంగాణ కొరకు పాటుపడిన మహనీయుడు కాళోజి నారాయణరావు అని, నిజాం దమన నీతికి నిరంకుశత్వానికి అరాచక పాలనకు వ్యతిరేకంగా అతను తన కలంను ఎత్తాడని అన్నారు. కాళోజి నారాయణరావు స్వతంత్ర పోరాటాలను తెలంగాణ అస్తిత్వాన్ని కి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రాంతం ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు అనే ఆశయాన్ని తెలియపరుస్తూ పుస్తకము యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కలం అక్షరం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు అందించి అక్షరం ఔన్నత్యాన్ని చాటి చెప్పారని అన్నారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బతకాలని చాటిన మానవత వాది ఆయనని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తన వంతు కృషి చేశారని అన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులు కావాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవి, అధ్యాపకేతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు

- విద్యార్థులు చక్కగా చదువుకొని నవసమాజ నిర్మాతలుగా ఎదగాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 9:** చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్యార్థులు చక్కగా చదువుకొని నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. సోమవారం వైరా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. కళాశాల తరగతి గదులు, నిరుపయోగంగా ఉన్న రూమ్ లు, బెస్మెంట్ దశలో ఉన్న నిర్మాణాలు, గ్రౌండ్, పరిసరాలను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అదనంగా వేర్వేరు టాయిలెట్ బ్లాకుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు, నిర్మాణానికి అంచనా ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదిలో విద్యా బోధనను గమనించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యా పట్ల తనకువున్న అభిరూచిని విద్యార్థులతో పంచుకుంటూ, నేను జిల్లా కలెక్టరు ముజమ్మిల్ ఖాన్ అంటూ వారితో సంభాషణ ప్రారంభించారు. విద్యార్థులు పట్టుదలతో చదవాలని, కష్టంగా కాకుండా, ఇష్టంగా చదివి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యతోనే ప్రతిఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్య మనని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. చదువు అనే నిచ్చెన తో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని తెలిపారు. లక్ష్యం పెట్టుకొని, అట్టి లక్ష్యాన్ని నోట్ బుక్ లో వ్రాసుకొని ప్రతిరోజు చూసుకొని, ఆ దిశగా దృఢనిశ్చయంతో అడుగులు వేయాలని, లక్ష్య సాధన వరకు విశ్రమించవద్దని వివరించారు. విద్యార్డులు ఆరోగ్యంగా ఉన్ననాడే





చక్కగా చదువుకోగల్గుతారని తెలిపారు. ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన డ్రగ్స్, మాదక ద్రవ్యాలను విద్యార్థులు, యువత వాడవద్దని కలెక్టర్ సూచించారు. తెలువనితనం, ఫ్యాషన్ మోజులలో పడి సమాజంలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వాడకం రోజురోజుకి పెరిగిపోతున్నాయని వాటిని ఆరికట్టేందుకు అధికారులు, ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రగ్స్, సిగరేట్ త్రాగడం ద్వారా జరిగే ప్రమాదాల వలన మనమే కాకుండా మన కుటుంబం కూడా చాలా నష్టపోతుందని కలెక్టర్ హితబోధన చేశారు. ఈ సందర్భంగా వైరా మునిసిపల్ కమీషనర్ వేణు, కళాశాల అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.



# దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



**అశ్వాపురం సెప్టెంబర్ 9 నవభూమి:** అశ్వాపురం మండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామ పంచాయతీ లో గత వారం రోజుల కిందట కురిసిన భారీ వర్షాలకి ఇళ్లలోకి నీరు చేరి నష్ట పోయిన 17 భాదిత కుటుంబాలకు దానధర్మ ట్రస్ట్ వారి యొక్క ఆధ్వర్యంలో సోమవారం గంట రాధ చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంట రాధా అక్క మాట్లాడుతూ వరద బారినపడిన కుటుంబాలకు ఎల్లవేళలా మేము ఎప్పుడూ తోడు ఉంటామని రాబోవు రెండు రోజులు కూడా వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిచ్చిందని కావున అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళకూడదని వాగులు, వంకలు, దాటకూడదని చిన్నపిల్లలను వీధి స్తంభాల వైపు వెళ్లకుండా చూసుకోవాలని, లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, కావున తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాలకు వరద ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దానధర్మ ట్రస్ట్ సభ్యులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# గొందిగూడెం గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవం



**అశ్వాపురం సెప్టెంబర్ 9 నవభూమి:** అశ్వాపురం మండలం కళ్యాణ పురం సెక్టార్ గొందిగూడెం గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో సోమవారం పౌష్టికాహారవారోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు 0 నుండి 5 సంవత్సరాల లోపు అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న పిల్లలకు ప్రభుత్వం ద్వారా వస్తున్న పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుంది. తద్వారా రక్తహీనత బలహీనత లేని ఆరోగ్యవంతమైన బాలబాలికలను తీర్చిదిద్దడం జరుగుతుంది. ఈ పౌష్టికాహార వారోత్సవంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఎటువంటి ఆహారాలు తీసుకోవడం వల్ల ఉపయోగాలు ఉంటాయో వివరించి చెప్పటం జరిగింది. బండ్ల రజితకు శ్రీమంతం, నాగచైతన్య,లోహితులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ యం జి.రాజ్యలక్ష్మి, ఆశా వర్కర్ రమణ, అంగన్వాడీ టీచర్లు ఇ కళ్యాణి, సి హెచ్ హేమలత, జి.గురవమ్మ, నాగమణి, దేవ కుమారి, శారద, బాలింతలు పి మంగమ్మ సౌజన్య, మౌనిక, గర్భిణీ స్త్రీ సుస్మిత తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ దండోరా మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఎన్నిక

**వీపనగండ్ల సెప్టెంబర్ 10 నవభూమి** బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అండగా తెలంగాణ దండోరా సంఘం అండగా ఉంటుందని, తెలంగాణ దండోరా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ తెలిపారు. సోమవారం నాడు జడ్చర్ల పట్టణ కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మీసాల రామన్న మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకునే అధికారాన్ని సుప్రీంకోర్టు కల్పించిందని, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేసి, విద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మార్క్సిస్టు మహోపాధ్యాయ మావో: చంద్ర అరుణ

■ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో మావో వర్ధంతి









**ఇల్లెందు టౌన్ సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** కామ్రేడ్ మావో 48వ వర్ధంతి సభ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో జరిగింది. మావో చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ పాల్గొని మాట్లాడుతూ చైనాలో విప్లవాన్ని సాధించిన మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ మావో జెడాంగ్ బాటలో భారతదేశంలో సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన చైనాలో నూతన తరహాలో విప్లవాన్ని సాధించేందుకు కృషి చేసిన మావో ఆలోచనా విధానం శ్లాఘనీయమన్నారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ ల సిద్ధాంతం వెలుగులో చైనాలో విప్లవానికి మావో సారథ్యం వహించారని ఆయన తెలియజేశారు. మార్క్స్ రూపొందించిన సిద్ధాంతంలో పెట్టుబడిదారీ దేశాలలో ముందుగా విప్లవాలు వస్తాయని చెప్పారనీ, ఆ వెలుగులోని రష్యాలో లెనిన్ విప్లవం సాధించారని అన్నారు. తనదైన శైలిలో వెనుకబడిన వ్యవసాయక దేశం, రాచరిక వ్యవస్థ కలిగిన దేశంలో విప్లవాన్ని మావో నడిపించారని పేర్కొన్నారు. లాంగ్ మార్చ్ ద్వారా 20 సంవత్సరాలలో 1949 లోనే చైనా లో విప్లవాన్ని సాధించారని వివరించారు. భారతదేశంలో కూడా ఈ తరహా విప్లవం సాధించేందుకు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పోరాడుతున్నాదని తెలియజేశారు.మోడీ ప్రభుత్వం వివిధ సంస్కరణల పేరుతో ప్రజల పైన, కార్మిక వర్గం పైన, రైతుల పైన చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వ పాలనపై ప్రజలు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి బోస్, పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఐ ఎఫ్ టి యు ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఏరియా కమిటీ సభ్యులు సీతారాములు, నరేష్, పార్టీ పట్టణ నాయకులు పిల్లి మల్లేష్, ఎస్ డి రంజాన్, బాలు, శ్యామ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి కుషిక పుట్టినరోజు సందర్భంగా వరద బాధితులకు అన్నదానం





**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 9 :** ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామానికి చెందిన వాసిరెడ్డి శ్రీనివాసరావు,రమాదేవిల మనుమరాలు వంశీ ప్రియాంకల కుమార్తె కుషిక మొదటి పుట్టినరోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజక వర్గం కొండపల్లి లోని ఇందిరమ్మ కాలనీ వరద బాధితులు 800 మందికి సోమవారం అన్నదానం చేశారు.ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూజమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఇండ్లు వరద నీటితో నిండిపోయి,వంట వండుకోవటానికి కూడా అవకాశం లేని బుడమేరు వరద బాధితులకు తమ వంతుగా తమ కుమార్తె కుషిక పుట్టిన రోజున అన్నదానం చేయటం వలన వారికి మేము కూడా అండగా ఉండామని భావిస్తున్నామన్నారు.వర్షాలు,వరదలు త్వరగా తగ్గిపోయి వారి కష్టాలు తీరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర అన్నదాన సమితి సభ్యులు ఎల్.వి నారాయణ రెడ్డి,లీలా కృష్ణ,వాసిరెడ్డి శివ కుమారి,బొబ్బ కృష్ణ ప్రసాద్,వీరమాచినేని వెంకటకృష్ణారావు,మేడ భాను ప్రతాప్,సుధ, లక్కిరెడ్డి నాగేందర్ రెడ్డి, ముప్వ నరసింహా రావు, మన్నె రామకృష్ణ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.గత మూడు రోజుల నుండి తన సొంత ఖర్చులతో వాహనం ఏర్పాటుచేసి జమలాపురం లో వంటలు తయారుచేసి వరద బాధితులకు భోజనాలు అందిస్తున్న మేడ భాను ప్రతాప్,సుధ దంపతులను,శ్రీ వెంకటేశ్వర సేవాసమితి సభ్యులను ప్రతిఒక్కరు అభినందిస్తున్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 9 :** మండల పరిధిలో గత ఐదు రోజులుగా కురుస్తున్న వరదలకు నష్టపోయిన బాధితులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షులు దోమందుల సామేలు ఆధ్వర్యంలో సోమవారం నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు.మండల పరిధిలోని మీనవోలు, వెంకటాపురం,నారాయణ పురం,రాజుపాలెం గ్రామాలలో సామేలు నవతరం నాయకులు కలసి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లల్లోకి నీరు చేరిన కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించారు.ఆ గ్రామాల్లో ఇల్లు కూడా పాక్షికంగా వర్షాలకు దెబ్బతిని ఉన్న పరిస్థితులలో సహృదయంతో రాజుపాలెం ఎక్స్ ఎంపీటీసీ దోమందుల సామేలు, నవతరం నాయకులు పై గ్రామాల ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది.



## నేడు చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి: పోగుల లక్ష్మీనారాయణ



బూర్గంపాడు సెప్టెంబర్ 9 నవభూమి: తెలంగాణ తల్లి వీరనారి, ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ధ్యేయంగా ఎట్టిచాకిరి విముక్తిని పారద్రోలి, భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన ధీశాలి రజక జాతి ఆణిముత్యం తల్లి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నేడు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల జేఏసీ యువజన అధ్యక్షుడు పోగుల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆయన పిలుపు మేరకు ప్రతి గ్రామంలో, మండలంలో, డివిజన్ లో, నియోజకవర్గంలో, పట్టణంలో, జిల్లా కేంద్రంలో మీమీ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు రేపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో వెనుకబడిన తరగతుల విభాగం ఆధ్వర్యంలో జరుగు ఐలమ్మ వర్ధంతిని జిల్లాలో నివసిస్తున్న అటువంటి రజకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐతం రాజుల ఉపేందర్, మొండికుంట గ్రామ రజకులు పాల్గొన్నారు

## హెవీ వాటర్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ





అశ్వాపురం సెప్టెంబర్ 9 నవభూమి: అశ్వాపురంమండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామ పంచాయతీ లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకి ఇళ్లలోకి నీరు చేరి నష్ట పోయిన 20 మంది భాదిత కుటుంబాలకు ఆదివారం హెవీ వాటర్ ప్లాంట్ ఉద్యోగుల సంఘం వారి ఆధ్వర్యంలో కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెవీ వాటర్ ప్లాంట్ యూనియన్ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రాజేష్, కేశవరావు, మిలట్రీ ఆఫీసర్ సుబ్బారావు, ఆయేషా, శారద, అక్కిని శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, దంతాల జగదీష్, కమటం వీరన్న, మానాది వెంకన్న, సర్వ కళ్యాణ్, ఉప్పు మహేష్, తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

గార్ల, నవభూమి, సెప్టెంబర్ 9: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తాయి గూడెం సమీపంలోని ఆకేరు వరద నీటి ప్రవాహం లో కొట్టుకో పోయి మృతి చెందిన కుటుంబానికి తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు.కారేపల్లి మండలం గంగారం తండాకు చెందిన నూనావత్ మోతీలాల్, యువ శాస్త్రవేత్త అశ్విని వరద నీటిలో మునిగి మృత్యు వాత పడిన విషయం పాఠకులకు విదితమే. ఫెడరేషన్ సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వీరు నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మాలోతు శివ, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. భాస్కర్, గార్ల మండల కమిటీ అధ్యక్షుడు బి. వీరు, భోజ్యా, రమేష్, చిన్న, వీరభద్రం, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు మోకాళ్ళ రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.



### ఉత్తమ జిల్లా స్థాయి ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

# భూక్య రమేష్‌కు ఘన సన్మానం



పాల్వంచ సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి: మండల పరిధిలోని దంతెలబోరా ఎస్సీ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య రమేష్ కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ఎంపికై, సెప్టెంబర్ ఐదున జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భంగా సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భూక్య రమేష్ ని మాజీ సర్పంచ్, పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియపరచి, శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందించి ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ నేను చదువుకున్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భూక్య రమేష్ కి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు రావడం సంతోష కరమన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ స్కూల్ దీటుగా విద్య బోధనలో విద్యార్థులను అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లక్ష్మణ్, లక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్, లక్ష్మీదేవి, మాజీ విద్య కమిటీ చైర్మన్, సిద్దెల ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ బర్ల శంకర్ మాజీ ఉపసర్పంచ్, వెంకట నరసమ్మ, ఆశ వర్కర్, సుజాత, వార్డు సభ్యులు, లక్ష్మి, పంచాయతీ సిబ్బంది, పూర్ణ, భాస్కర్, కృష్ణవేణి, గ్రామ పెద్దలు, చిన్న ముత్యం పాల్గొన్నారు.

### ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా

# కామేపల్లిలో రక్తదాన శిబిరం

- బిజెపి జిల్లా నాయకులు జాలే శ్రీను యాదవ్



కామేపల్లి, నవభూమి,సెప్టెంబర్ 9 : ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 17న కామేపల్లి మండలంలో బిజెపి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నందున స్వచ్ఛందంగా కార్యకర్తలు, అభిమానులు,రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాల శ్రీను యాదవ్ సోమవారం తెలిపారు.మండల కమిటీ సహకారం తో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జర్పల రామారావు,ప్రధాన కార్యదర్శి రాయల రమణయ్య, భాస్కర్, రాష్ట్ర నాయకులు భూక్య శీను నాయక్, భాగం రంగారావు, జిల్లా నాయకులు వేముల వెంకట్ నారాయణ, జిల్లా,మండల సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య, రాజేష్, వీరన్న, కృష్ణ, రవీందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో రక్తదానం సామాజిక అవసరం అన్నారు.ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానానికి మించిన గొప్పదానం మరొకటి లేదని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శీను యాదవ్ అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయటం వల్ల గుండెపోటు క్యాన్సర్ కొలెస్ట్రాలు రక్తపోటు బారిన పడకుండా ఉండవచ్చున్నారు.

# వరద బాధితుల కష్టాలు తీరేవరకు వెన్నంటే ఉంటాం

- ఉల్వనూరులో రెండు లక్షల విలువచేసే నిత్యావసరాలు పంపిణీ చేసిన నేతలు
- ఎమ్మెల్యే కూనంనేని సూచనమేరకు సాయం అందిస్తున్నాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా




పాల్వంచ సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి: పేదలకు ఏ కష్టం వచ్చినా సిపిఐగా ఆదుకుంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాల్లో 60 కుటుంబాలు వరద వంపుకు గురికాగా, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచనలతో రూ 2లక్షల విలువ చేసే నిత్యవసర వస్తువులు, దుస్తులు సిపిఐ ఆధ్వర్యంలో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాలలో బాధితులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితుల కష్టాలు తీరేంతవరకు వెన్నంటే ఉంటామని ప్రజలకు భరోసా కల్పించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించారని, అతి త్వరలో భద్రత పనులు మొదలవుతాయని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఉలవనూర్, కిన్నెరసాని గ్రామాల్లో వరదలు కారణంగా 60 కుటుంబాలు సర్వం కోల్పోయారని, వారిని ఆదుకోవటానికి స్వచ్ఛంద సేవాసంస్థలు, దాతలు సేవా దృక్పథంతో స్పందించి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, వి పద్మజ, నాయకులు ముత్యాల కిరణ్ కుమార్, శనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మన్నెం వెంకన్న, వేములపల్లి శ్రీను, వైస్ గిరి, ఉప్పుశెట్టి రాకేష్, బుక్య విజయ్, వేములపల్లి రాజశేఖర్, ఆదినారాయణ, సత్యనారాయణ, అప్పారావు, ఖాసీం, పురుషోత్తం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా విద్యుత్ మీటర్లులివ్వాలి



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 9:** రేషన్ కార్డుతో సంబంధం లేకుండా లబ్ది దారులకు విద్యుత్ మీటర్లు అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ సోమవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత బి ఆర్ ఎస్ పార్టీ పదేళ్ళ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన దాఖలాలు లేవని, కొత్త గా వివాహం చేసుకున్న వారి ప్రభుత్వం తొలగించిందే పేర్ల నమోదు చేయలేదన్నారు. విద్యుత్ మీటర్లు కు రేషన్ కార్డులు జత చేయాలనే నిభందనలు సరైంది కాదని, ప్రభుత్వం పరిశీలన జరిపి ఏలాంటి షరతులు లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ది దారులకు విద్యుత్ మీటర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రాగల 3 రోజులు వాతావరణ శాఖ జిల్లాకు భారీ వర్ష సూచన

### అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్



**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 9:** రాగల 3 రోజులు వాతావరణ శాఖ జిల్లాకు భారీ వర్ష సూచన చేసిందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్డీవోలు, తహశీల్దార్లతో వర్షాల జాగ్రత్తలపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో తహశీల్దార్లు, పోలీస్, పంచాయతీ, ఇర్రిగేషన్ అధికారులతో టచ్ లో ఉండి, పరిస్థితులను బట్టి సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. గతంలో ప్రమాదకరంగా మారిన కల్వర్టులు, క్యాజ్ వే లపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యలు తలెత్తే పరిస్థితి వస్తే, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లను అడ్డుగా పెట్టి రాకపోకలు నిషేధించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రధాన కార్యస్థానంలో వుండేలా పర్యవేక్షణ చేయాలన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### మాల మహానాడు అధ్యక్షులు పిల్లి రవి వర్మ



**బూర్గంపాడు సెప్టెంబర్ 9 నవభూమి:** భారీ వర్షాలు కురుస్తున్నాయి కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. కురుస్తున్న వర్షాలు వాగులు ఓర్రెలు పొంగిపొర్లుతున్నాయి. కిన్నెరసాని ప్రాజెక్టు గేట్లు ఎత్తేస్తున్నారు. కిన్నెరసాని ఏరు వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, పశువు కాపర్లు గొర్రెల, మేకలు కాపర్లు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది అని అన్నారు. అడవిలోకి వెళ్ళిన వారు వాగులు ఓర్రెలు దాటొద్దు చీకటిబడ్డదాకా అడవిలో ఉండొద్దని, పశువు కాపర్లు గొర్రెల మేకలు కాపర్లు సాయంత్రం మూడు గంటలకే ఇంటికి చేరే విధంగా ఉండాలని ప్రజల్ని కోరారు.

# డాక్టర్ మద్దిశెట్టి అవార్డుల మకుటంలో మరో మణిహారం

- శ్రీ ఆర్యణి సకల కళా వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో
- జాతీయ స్థాయి 2024 విశిష్ట ప్రజ్ఞా పురస్కార ప్రదానోత్సవం
- వివిధ రంగాలలో నిష్ణాతులైన ఉద్దండులు సమక్షంలో
- డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం









**జూలురుపాడు, సెప్టెంబర్ 09 (నవభూమి ప్రతినిధి)–** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక (కరీంనగర్)రి. నెం.595/24 వారు వివిధ రంగాలలో తమ ప్రతిభా పాటవాలు చూపి నిష్ణాతులైన ఉద్దండుల సమక్షంలో కరీం నగర్ వేదిక గా మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరరావు ను ఘనంగా సన్మానించి అవార్డు ప్రదానం చేశారు. డాక్టర్ మద్దిశెట్టి అవార్డుల మకుటంలో మరో మణిహారం వచ్చి చేరింది. జాతీయ స్థాయి 2024 విశిష్ట ప్రజ్ఞా పురస్కార ప్రదానోత్సవం లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం చేశారు.స్వర్ణ కంకణం,బంగారు పతకం అందించి దుశ్శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ జాతీయ పురస్కారం తో ఇప్పటి వరకు పదవీ విరమణ అనంతరం మద్దిశెట్టి పొందిన అవార్డుల పూదోట లో 30 పైగా వివిధ రకాల అవార్డులు, పురస్కారాలు విశిష్ట డాక్టరేట్, గండపెండేరం,స్వర్ణ కంకణం,బంగారు పతకాలు,విద్యా జ్యోతి, ఉపాధ్యాయ శిరోమణి, స్ఫూర్తి శిఖరం, బుద్ధ పూర్ణిమ, ఉత్తమ విద్యా ప్రదాత,ఐకాన్ ఆఫ్ ద సొసైటీ ఇత్యాధి అవార్డులు పూల సువాసనలు వెదజల్లుతూ జాతీయ స్థాయి లో విశిష్ట అవార్డుల పరంపర లో మణి హారం గా నిలిచి అంతర్జాతీయ స్థాయిలో ఆహ్వానాలు అందే స్థాయికి ఎదిగింది.

ఆదివారం ఈ కార్య క్రమం కరీంనగర్ ఫిలింభవన్ లో కన్నుల పండువగా జరిగింది.దూడపాక శ్రీధర్ కవి,రచయిత, చిత్రకారుడు,వ్యాఖ్యాత, ఫౌండర్ చైర్మన్ ఆర్యాణి ఫౌండేషన్ అధ్యక్షతన జరిగింది. శ్రీధర్ మాట్లాడుతూ ఒక ప్రతిభావంతుడు మాత్రమే ఇంకో ప్రతిభావంతున్ని గుర్తించగలడు. తనవంతుగా తనను ప్రపంచానికి పరిచయం చేసే బాధ్యత స్వీకరించగలడు అని అన్నారు.

ప్రముఖ శాస్త్రీయ నృత్యకారిణి, టెంపుల్ డ్యాన్స్ సృష్టికర్త హిమాన్సీ కాట్ర గడ్డ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. గౌరవ అతిథి గా డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ ప్రముఖ కవి, విమర్శకులు,98 పుస్తకాల ప్రచురణకర్త. విశిష్ట అతిథి గా ఒమర్ ఏజాస్ ఖాన్ ప్రముఖ రచయిత,పారిశ్రామికవేత్త హైదరాబాద్.

ఆత్మీయ అతిథులు గా పేరిశెట్టి బాబు కవి, వ్యాపారవేత్త భద్రాచలం,డాక్టర్ ఎస్వీఆర్ వెంకటేష్ గాయకులు,ఎస్వీఆర్ డిజిటల్స్ చైర్మన్,కొత్త శ్రీనివాస్ గుప్తా ప్రముఖ వ్యాపారవేత్త, విశ్వహిందూ పరిషత్ మంథని అధ్యక్షులు, అతిథులు గా కర్నే రాజు, డాక్టర్ ఎస్.కె.అన్వర్, తుర్ల పాటి తిరుపతి (నాని), బానోత్ రాజకుమార్ రాథోడ్,కుమారి బి.ఎన్. కృష్ణవేణి, కర్నే జనార్ధనరావు ల సమక్షంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది.ఈ కార్య క్రమంలో పాల్గొన్న అతిథులు డాక్టర్ మద్ది శెట్టి సేవలను కొనియాడుతూ ప్రశంసించారు, అభినందించారు. ఈ సందర్భంగా మద్ది శెట్టి మాట్లాడుతూ తన విధి నిర్వహణలో పాటించిన క్రమ శిక్షణ,పదవీ విరమణ పొందే వరకు వృత్తి తప్ప ఇతర ఏ వ్యాపకాలు దరిచేరలేదు. ఏనాడు సెలవు పెట్టలేదు.ఇది రికార్డ్.తన సర్వీస్ మొత్తంలో వందల మంది డాక్టర్లు గా వేల మంది ఇంజనీర్లు గా పదుల సంఖ్యలో లాయర్లు గా తీర్చి దిద్దానని అనేక మంది ని ఉత్తమ పౌరులుగా మలిచానని సంతృప్తి వ్యక్తం చేశారు. నా ఈ విజయాలన్నిటి వెనుక తన సతీమణి పద్మ సహకారం మరువ లేనిది.కుటుంబం లో కుమార్తె,కుమారులు స్థిరపడ్డారు. వారి సహకారంతో సమాజానికి సేవ చేసే అవకాశం దక్కిందని అన్నారు.పదవీ విరమణ అనంతరం పూలే గురుకుల పాఠశాలలో సైతం 5 సం.రాలు సేవలందించానని అటువంటి తన సేవలను గుర్తించి సత్కరించిన ఆర్యాణి సకల కళా వేదిక, కార్య క్రమ నిర్వాహకులు మణి రాయల్ ప్రధాన కార్యదర్శి ఆర్యాణి సకల వేదిక కరీం నగర్, సంగమేశ్వర కళా వేదిక మంథని వారికి మరీ ముఖ్యంగా దూడపాక శ్రీధర్ కి కృతజ్ఞతలు తెలిపారు.మద్దిశెట్టి కి మరొక అవార్డు వరించటం పట్ల పూర్వ విద్యార్థులు,సహచర




ఉద్యోగులు, బంధు మిత్రులు, గ్రామస్తులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## రాకాసి తండా వరద బాధితులకు అన్నం, నీళ్లు దానం చేసి మానవత్వం చాటుకున్న మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 09** నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు వరద ప్రహం తో ఉప్పంగడం వలన మండలంలోని రాకాసి తండా పూర్తిగా కొట్టుకపోవటంతో పరిసర ప్రాంతాలు మొత్తం మునిగిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రాకాసి తండా ప్రజలకు నేనున్నానంటూ అన్నదానం, నీళ్ల దానం చేసి కొంతమంది ప్రజలను ఆదుకున్నారు, రాకాసి తండా ప్రజలకు సోమవారం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో మూడు వందల మందికి అన్నం తయారుచేసి ,నీళ్ల ఏర్పాటు చేసి స్వయంగా ఆ పరిసర ప్రాంతాల ప్రజల్లోకి వెళ్లి పంచి పెట్టడం జరిగినది మరియు తండా ప్రజల కొరకు రోజు వచ్చి తన వంతుగా అండగా నిలిచారు అందుకు స్పందించిన రాకాసితండా ప్రాంత ప్రజలు ఉన్నం రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపినారు ఈ రోజు అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఎంపీఓ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శి అనూష మండల కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ పాపా నాయక్ ఆశీర్వాదం రమణ షకీల్ నాగుల్ మీరా మోహన్ మధార్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక కాళోజీ: మిర్యాల కిరణ్




**జూలూరుపాడు, సెప్టెంబర్ 09 (నవభూమి ప్రతినిధి)** బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష కావాలని తెలంగాణ భాష ఆయనకు ఎంతో ఇష్టం. ఎవరి వాడుక భాషలో వారు రాయాలని చెప్పేది ఆయన సిద్ధాంతం. రిక్షావోడితోనైనా, రాష్ట్రపతితోనైనా ఒకే రీతిలో సంభాషించాలనే కాళ్లోజీ నారాయణ తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు రూపమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిరియాల కిరణ్ కుమార్ ప్రస్తుతించారు. సోమవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా నవ భూమి ప్రతినిధి తో ప్రత్యేకముగా మాట్లాడుతూ కాళోజీ రచనలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు స్ఫూర్తి నిచ్చాయని అన్నారు. “నా గొడవ” నవల లో రాసిన కవిత్వమంతా తెలంగాణ ప్రజల జీవన విధానం అన్నారు.అన్యాయం ఏ రూపంలో ఉన్న,ఎక్కడ ఉన్న ఎదిరించడమే ఆయన నైజం.అందుకే ఆయన విశ్వమానవుడు అని అన్నారు.మరణానంతరం తన పార్థివ దేహాన్ని వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థుల ఉపయోగం కోసమే దానం చేసిన మహోన్నత వ్యక్తి కాళోజి అన్నారు. పుట్టుక నీది,చావు నీది బతుకంతా తెలంగాణ కోసం అన్న మాటలు అక్షర సత్యం చేసిన నికార్సైన సగటు తెలంగాణ వాది కళ్లోజి నారాయణ రావు అని కొనియాడారు. నేటి యువతరం ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఆయన జన్మదినోత్సవం రోజు తెలంగాణ బాషా దినోత్సవం గా జరుపుకోవటం ఆయనకు తెలంగాణ సమాజం ఇచ్చే అత్యున్నత గౌరవానికి ప్రతీక అన్నారు.సదా ఆయన సేవలను యాది చేసుకోవడం మన బాధ్యత అన్నారు.

## కారు, బైక్ ఢీ... ఒకరి మృతి

**పాపన్నపేట సెప్టెంబర్09, నవభూమి:** కారు బైక్ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లాపూర్ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్, కుటుంబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని చౌట్లపల్లి గ్రామానికి చీమల గణేష్ (28) ప్రైవేటు వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం లక్ష్మీనగర్ ఐసీఐసీఐ బ్యాంక్ వద్ద వాచ్ మెన్ విధులు నిర్వహించేందుకు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో ఏడుపాయల కమాన్ వైపు నుండి మెదక్ వెళుతున్న కారు ఎల్లాపూర్ శివారులో ఎదురుగా ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం పై ఉన్న గణేష్ కింద పడి తీవ్ర గాయలయ్యాయు.స్థానికులు గమనించి వెంటనే పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలిస్తుండగా అర్ధరాత్రి సమయంలో మార్గమధ్యలో మృతి చెందాడు.

# సిడిఏ ఏర్పాటుచేసిన చేతిపంపు ప్రారంభం

■ అభినందించిన గ్రామస్తులు





**కల్లూరు, నవభూమి, సెప్టెంబర్ 9:** స్థానిక మండల పరిధిలోని రఘునాధ బంజర గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్(సిడిఎ)ఆధ్వర్యంలో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపును కార్యదర్శి ఏనోస్ కుమార్, వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైఖేల్ వైజర్ తో కలసి సోమవారం ప్రారంభించారు. మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు సిడిఏ కార్యదర్శి యోనోష్ కుమార్ కి వివరించగా వెంటనే స్పందించి సుమారు రూ.80 వేలు విలువగల చేతిపంపును ఏర్పాటు చేశారు. మంచినీటి సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి గ్రామంలో చేతిపంపును ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా గ్రామస్తులు వారిని పూల మాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుక్కా అంజన్ రావు, ఉప సర్పంచ్ చల్లగుండ్ల వెంకటేశ్వరరావు, బొక్కా వెంకటేశ్వర్లు, బండి నరసింహారావు, జానపాటి రామారావు, రాజరత్నం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధంసలాపురం వరద బాధితులకు మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ







**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 09:** ఇటీవల ఖమ్మం పట్టణంలో కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వరద ప్రాంతంలో తీవ్రంగా దంసలాపురం కాలనీలో ఉన్న ప్రజలు తీవ్రంగా నష్టపోవడంతో తినటానికి తిండి లేక ఉండటానికి వీలు లేక అక్కడ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.సోమవారం నాడు మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 పైగా ఫుడ్ ప్యాకెట్స్ మరియు 150 వాటర్ బాటిల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ అధినేత మాగి ముఖేష్, మాగి సత్యం,పొడపాటి నాగేశ్వరరావు, పొడపాటి వినయ్,కుక్కమూడి రోహిత్,నిమ్మ తోట రాజేష్,బీరెల్లి కార్తీక్, దారెల్లి జోసఫ్,గట్టి గుండె రజిని, పొడపాటి జయమ్మ,దారెల్లి భాగ్యమ్మ,మాగి మార్తమ్మ,పొడపాటి దేవకరణ, అందోసు బుచ్చమ్మ, వంగూరి బసవమ్మ,దారెల్లి జయమ్మ, బోయిన ఆదిలక్ష్మి, మాగి ప్రశాంతి, మాగి యశ్వంత్,గట్టిగుండె విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క ఆదేశాలతో విద్యుత్ సమస్యను పరిష్కరించిన అధికారులు

**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 9:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదివారం రాత్రి మండల పర్యటనలో భాగంగా అయ్యవారి గూడెం గ్రామస్తులు తమ గ్రామ విద్యుత్ సమస్యపై ఫిర్యాదు చేయగా భట్టి విక్రమార్క ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు సోమవారం సమస్యను పరిష్కరించారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానలుతో జరిగిన ముఖముఖి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ గ్రామంలో విద్యుత్ సమస్యలను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకురాగా వెంటనే తన పర్యటనలో ఉన్న ఏడి అనురాధ,ఏఈ శ్రీనివాస రావుతో మాట్లాడి ఈసమస్యని వెంటనే పరిష్కరించాలని సూచించారు.హుటాహుటిన జిల్లా విద్యుత్ ఎస్ఈ ఆధ్వర్యంలో మామునూరు సబ్ స్టేషన్ నుండి అయ్య వారిగూడెంకి వస్తున్న కరెంట్



సప్లైని భీమవరం సబ్ స్టేషన్ కి మారుస్తూ కొత్తగా లైన వేసి కేవలం10 గంటలలో సమస్యను పరిష్కరించారు. గ్రామస్తులు భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సురేందర్,డిఈ హీరలాల్, ఏఈ లు శ్రీనివాసరావు, అనూష,కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారావు,శీలం శ్రీనివాసరెడ్డి,అనుమోలు కృష్ణారావు,మీడియా ఇన్చార్జి మల్లెల లక్ష్మణ రావు,వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,లక్కిరెడ్డి జగన్ మోహన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువ శాస్త్రవేత్త అశ్విని దశ దిన కర్మలకు హాజరైన నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే



**కారేపల్లి ,నవభూమి ,సెప్టెంబర్9 :** మండల పరిధిలోని గంగారం తండా గ్రామానికి చెందిన యువ శాస్త్రవేత్త నూనవత్ అశ్విని, తండ్రి మోతిలాల్ దశదినకర్మలకు వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గారు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, జిల్లా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరై వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు . అనంతరం ఇటీవల అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న గిద్దవారి గూడెం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ,బస్వాపురం గ్రామంలో ఇటీవలే కరెంట్ షాక్ తో మరణించిన బానోత్ శ్రీను - శమినా కుటుంబ సభ్యులను,గాదేపడు గ్రామంలో మాజి ఎంపీటీసీ భూక్య జంలాసోని అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు..అనంతరం కారేపల్లి లో మునిర్ పటేల్ ఇంట్లో తేనేటి విందు లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా గార్ల ఫ్రెండ్స్ యూత్



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 9:** భారీ వర్షాలతో వచ్చిన వరదలతో నీటమునిగి సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా ఖమ్మం పట్టణంలోని వరద బాధితులకు గార్ల కు చెందిన ఫ్రెండ్స్ యూత్ గ్రూప్ సభ్యులు అండగా నిలిచారు. సోమవారం మండల కేంద్రమైన గార్లతో పాటు మండలం పరిధిలోని పలు గ్రామాల నుండి పది క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించి బాధితులకు అందజేశారు. రాష్ట్రంలోని వరద బాధితులకు ప్రతి కుటుంబం తమ వంతు సహకారం అందించాలని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ షబ్బీర్ ఖాన్, షేక్ అబ్జల్, ఆగాల రాములు, ఎ. విజయ్, సాయి, ఎం. నరేష్ రెడ్డి, టి. అఖిల్, ఎస్ కె సద్దాం, ఎం డి మహారాజ్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎం డి రహీం ఖాన్, ఎం డి షఫీ, హాతిరాం, కుటుంబ రావు, ఆకాష్ జైన్, ఆశిష్ జైన్, ఆగాల రామయ్య, పాల్గొన్నారు.

## మండల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి: మెండి భాస్కర్



**బూర్గంపాడు సెప్టెంబర్ 9 నవభూమి:** భారీ వర్షాలు కురుస్తున్నాయి కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదివాస నాయకుడు మెండి భాస్కర్ బూర్గంపాడు మండల అధ్యక్షులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. కురుస్తున్న వర్షాలకు వాగులు ఓర్రెలు పొంగిపొర్లుతున్నాయి. కిన్నెరసాని ప్రాజెక్టు గేట్లు ఎత్తేస్తున్నారు. కిన్నెరసాని ఏరు వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, పశువు కాపర్లు గొర్రె మేకలు కాపర్లు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందిని అన్నారు. అడవిలోకి వెళ్ళిన వారు వాగులు ఓర్రెలు దాటొద్దు చీకటిబడ్డదాకా అడవిలో ఉండొద్దు, పశువుల కాపర్లు, గొర్రెల మేకలు కాపర్లు సాయంత్రం మూడు గంటలకే ఇంటికి చేరే విధంగా ఉండాలని ప్రజల్ని కోరారు

## పాల్వంచ వర్తక సంఘం విఘ్నేశ్వరుని మండపంలో

# బిల్వాష్టకం శివాష్టకం ప్రత్యేక పూజలు







**పాల్వంచ సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వరుని పందిరి వద్ద మూడవ రోజైన సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి ఆధ్వర్యంలో పాల్వంచలో మొట్టమొదటిసారి మంచు తో తయారుచేసిన 21 లింగాకారాల్ని స్వహస్తాలతో తయారుచేసి, విఘ్నేశ్వర స్వామి వారి సమక్షంలో బిల్వాష్టకం, శివాష్టకం, 21సార్లు 116 మంది మహిళలచే పూజలు నిర్వహించారు. మారేడు దలాలతో పూజలు జరిపించారు. 50 సంవత్సరాల నుండి జరుగుతున్న స్థలం కాబట్టి, ఈట్టి స్థలానికి అద్భుతమైన మంత్ర శక్తితో కూడి ఉన్నది అని ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, వేద పండితులు నాని శర్మ వివరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, మాట్లాడుతూ ఓం నమశ్శివాయ 21 లింగాకారాలని మంచుతో, స్వహస్తాలతో తయారు చేయడం చాలా కష్టతరమైన పని అని ఎంతో భక్తితో కోరుకుంటే తప్ప, కాదని అన్నారు. వర్తకసంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మండపం వద్ద ప్రతిరోజు అభిషేకాలు, కీర్తనలు, కుంకుమ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్ని శాస్త్రయుక్తంగా జరిపించుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, వేద పండితులు నాని శర్మ, సెక్రటరీ బచ్చు శ్రీనివాస్, గూడెపు శ్రీనివాస్, పసుమర్తి మౌనిక, కొత్తగుండ్ల కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్ల జారీకి చర్యలు

**(1వపేజీ తరువాయి)** ఇట్టి బృందాలు ముంపు ప్రాంతాల్లో పర్యటించి దరఖాస్తులు స్వీకరిస్తాయన్నారు. ఇంటి యజమాని నుండి దరఖాస్తుల స్వీకరణ భాగంగా, తమకు, తన పిల్లలకు సంబంధించిన సర్టిఫికెట్ల వివరాలు దరఖాస్తులో పొందుపర్చాలని ఆయన తెలిపారు. దరఖాస్తులో పొందుపరిచిన సర్టిఫికెట్ల వివరాల ఆధారంగా సంబంధిత శాఖల అధికారులతో సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తుల స్వీకరణ 10 రోజులపాటు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఏరోజుకారోజు సాయంత్రం శాఖల వారిగా క్రోడీకరించి, రిజిష్టర్ లో నమోదులు చేయాలన్నారు. సర్వేలో మిస్సయిన దరఖాస్తుదారులకు సర్వే ప్రక్రియ ముగిశాక ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. రెండో వారంలో సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టబడునని, ఒక దరఖాస్తుదారునికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లను పొందిన మీదట, లామినేషన్ చేపట్టి, ఒక ఫోల్డర్ లో దరఖాస్తుదారునికి తిరిగి ఇంటివద్దనే అందజేయనున్నట్లు ఆయన అన్నారు. సర్టిఫికెట్ల జారీకి మీ సేవ, ధరణి, ఇతరత్రా రుసుము, లామినేషన్ ఖర్చు అంతయు ప్రభుత్వమే చెల్లిస్తుందని, దరఖాస్తుదారునికి ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. విదేశాల్లో అడ్మిషన్లు, ఉపాధి తదితర అత్యవసర అవసరాల ఉన్నవారు తమ హాట్ లైన్ నెంబర్ తెలియజేస్తూ, టోల్




ఫ్రీ నెం. 1077 కి సంప్రదించాలని, 9063211298 నెంబర్ కి వాట్సాప్ ద్వారా అత్యవసరానికి సంబంధించి రుజువులు సమర్పించాలన్నారు. ఇట్టి వారికి ప్రొవిజనల్ సర్టిఫికెట్లు వారంలో అందజేసేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. అత్యవసరమైన వారు, అత్యవసరానికి ఆధారాలు తప్పక సమర్పించాల్సి ఉంటుందన్నారు. పై సర్టిఫికెట్ల జారీ కేవలం ఇటీవలి భారీ వర్షాలు, వరదల వల్ల సర్టిఫికెట్లు, విలువైన డాక్యుమెంట్లు కోల్పోయిన ముంపు ప్రాంతాల వారికి మాత్రమే నని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఈడీఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట, ఇండ్లకు నష్టపరిహారం ప్రభుత్వ ఇవ్వాలి

- **సిపిఐ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్**



**వీపనగండ్ల సెప్టెంబర్ 10నవభూమి-** పంట, ఇండ్ల నష్టపరిహారం చెల్లింపులో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందని సిపిఐ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ అన్నారు. వీపనగండ్ల మండలం బొల్లారం చౌరస్తాలో విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షాలకు వరినాట్లు కొట్టుకు పోయి, ఇండ్లు కూలిపోయి, రోడ్లు కుంటలు తెగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం పంటలు, ఇండ్లు, ఆస్తుల నష్టం గురించి ఇప్పటికి పూర్తి వివరాలు సేకరించలేదన్నారు. ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన వారికి తక్షణ సహాయం ఇంతవరకు అందించలేదన్నారు. 33% పంట నష్టపోతేనే నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వం పెట్టిన నిబంధన సడలించాలన్నారు. నష్టపోయిన ప్రతి గుంట పొలానికి పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరాకు రూ.25000 నష్టపరిహారం ఇవ్వాలని, కూలిన ఇంటికి తక్షణ సహాయంగా రూ. 25000 ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. తెగిపోయిన రోడ్లు, బీమా, కే ఎల్ ఐ కాలువలు మరమ్మత్తు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పాక్షికంగా మాత్రమే అమలు చేసిందన్నారు. నెలకు 2500 కోసం మహిళలు ఎదురుచూస్తున్నారన్నారు.200 యూనిట్ల విద్యుత్తుకు బిల్లు చాలామందికి మాఫీ కాలేదన్నారు. చాలామంది రైతులు రుణమాఫీ కాక బ్యాంకులు, సింగిల్ విండోల చుట్టూ తిరుగుతున్నారని, వెంటనే పరిష్కరించాలన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, వంక గోపాల్, బొల్లారం గ్రామ శాఖ కార్యదర్శి చలమారెడ్డి, మండల కమిటీ సభ్యుడు ఎం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# గణేష్ మండపాలను సందర్శించిన సండ్ర



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 9:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వినాయకుని అనుగ్రహం నియోజకవర్గ ప్రజలందరి పైన ఉండాలని సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలు వారికి ప్రసాదించాలని సండ్ర కోరుకున్నారు.సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య ను కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. గత 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న సండ్ర వెంకట వీరయ్య గణేష్ మండపాల ఏర్పాటు నిర్వహణలో అందించిన ప్రోత్సాహన్ని వారు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకంరాజు, ఆమరవరపు కృష్ణారావు, చాంద్ పాషా, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటేశ్వర్‌రావు, కోట రాజకుమార్ తదితరులు సండ్ర వెంకట ఉన్నారు.

# వరదలు వినాయక విగ్రహాల నిమజ్జోత్సవంపై సమీక్ష




**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 9 :** గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరదల వలన ప్రజలకు ఎటువంటి నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవటం వినాయక విగ్రహాల నిమజ్జోత్సవం ఎటువంటి ఆటంకం జరగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్ల గురించి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ యోగేశ్వరరావు అధ్యక్షతన మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. అధికారులు శాఖల వారీగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారు చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వరరావు, పట్టణ సీఐ కిరణ్, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్‌రావు, ఎంపీ ఓ కే కృష్ణ, ట్రాన్స్ కో ఏ ఈ శ్రీధర్ పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని తామర చెరువు, బేతపల్లి మధ్యతర ప్రాజెక్టులలో గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి క్రేన్ల ఏర్పాటు, గజ ఈతగాళ్లను, విద్యుత్తు లైట్లతో పాటు ఇతర ఏర్పాట్ల గురించి అధికార యంత్రాంగం చర్చించినట్లు తెలిసింది.

# ప్రమాదవశాత్తు పాలవాగులో పడి వ్యక్తి మృతి

**మందమర్రి సెప్టెంబర్ 9 నవభూమి:** తాగిన మత్తులో ప్రమాదవశాత్తు పాలవాగులో పడి మందమర్రి ప్రాణహిత కాలనీకి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది.మృతుని భార్య రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం, ఉగాది శ్రీనివాస్ గత కొద్ది రోజులుగా తాగుడికి బానిసై తాగిన మత్తులో అప్పుడప్పుడు కింద పడిపోయేవాడని,పాలవాగు దగ్గర్లో గల మైసమ్మ ఆలయాన్ని శుభ్రం చేస్తూ, అప్పుడప్పుడు అక్కడే ఉండేవాడని తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుండి వెళ్లిపోయాడని,సోమవారం ఉదయం వరకు శ్రీనివాస్ ఇంటికి రాకపోవడంతో ఎప్పుడు ఉండే మైసమ్మ గుడి దగ్గరికి వెళ్లి చూడగా గుడి పక్కన తన భర్త చెప్పులు గొడుగు కనిపించాయని తెలిపారు. తన భర్త తాగిన మత్తులో ప్రమాదవశాత్తు వాగులో పడి చనిపోయినట్లు గుర్తించి, వాహనదారుల సహాయంతో డయల్ 100 కి కాల్ చేసి వివరాలు వెల్లడించగా పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రమాదాలకు పొంచి ఉన్న తేగడ బ్రిడ్జి

## చర్ల తేగడ బ్రిడ్జిపై కాస్త గుంతలు పూడ్చండి సారూ



**చర్ల సెప్టెంబర్ 9 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చర్ల మండలం తేగడ బ్రిడ్జిపై గుంతలు పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు సంబంధిత అధికారులను మొరపెట్టుకుంటున్నారు. నిత్యం అధికారులు సైతం అదే బ్రిడ్జిపై వెళ్తూ ఉంటారు. కాస్తయినా తారు లేదా సిమెంట్ అయినా వేపించాలనే ఆలోచన అధికారులకు రావడం లేదా అని స్థానికులు వాహనదారులు ప్రశ్నించారు. చర్ల నుండి భద్రాచలం వెళ్లాలంటే ఈ బ్రిడ్జినే ప్రధాన మార్గం అని ఇంత డ్యామేజ్ అయినా కూడా పట్టించుకోవడంలేదని నిత్యం ఇక్కడ యాక్సిడెంట్లు గురవుతూ ఉన్నాయని ఈ బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలతో బైక్ టైర్లు సైతం పంచర్లు అవుతున్నాయని వాహనదారులు ప్రజలు వారి బాధను వెళ్లబుచ్చుకుంటున్నారు. చూద్దాం ఇకనైనా వాహనదారుల పట్ల ప్రజల పట్ల ఆర్ అండ్ బి వారు కళ్ళు తెరిచి తేగడ బ్రిడ్జిపై గుంతలు పూడుస్తారో లేదు వేచి చూడాల్సిందే

# కుంగిన చెరువు కట్టకు అధికారుల వేశారు అడ్డుకట్ట








**జులురుపాడు, సెప్టెంబర్ 09 (నవభూమి ప్రతినిధి)** – గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లు తున్నాయి. చెరువులు అలుగు పోస్తున్నాయి. తాజాగా ఆదివారం రాత్రి మండల పరిధిలోని కురిసిన వర్షాలకు సోమవారం గుండెపుడి లో గల మేడి కుంట చెరువు నిండు కుండలా మారి చెరువు కట్ట కుంగింది.కట్టఅడుగు భాగం నుంచి నీరు లీకౌతోంది. సమాచారం అందుకున్న మండల అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు.చెరువు కట్టకు గండి పడిన చోట ఇసుక బస్తాలు,మట్టితో పూడ్చి వేసే పనులు చేపట్టారు. పోలీస్ అధికారుల సమాచారం తో కొత్తగూడెం డి ఎస్ పి షేక్ అబ్దుల్ రెహమాన్ చెరువును పరిశీలించి సహాయక చర్యలు పర్యవేక్షించారు.సహాయక చర్యలలో తాసిల్దార్ స్వాతి బిందు,పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఇరిగేషన్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కిషోర్, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎం పి ఓ తులసీ రాం,గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు కాళ్లూరి వెంకటేశ్వర రావు,ప్రజలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# ప్రపంచ కమ్యూనిస్టు నాయకుడు మావో

## ఆశయ సాధన కోసం పోరాడుదాం: సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ



**గుండాల సెప్టెంబర్ 9నవభూమి:** చైనాలో నూతన ప్రజాస్వామ్య పందా ద్వారా విప్లవాన్ని సాధించిన మార్క్సిస్టు, మావోపాధ్యాయులుకామ్రేడ్ మావో జెడంగ్ బాటలో భారతదేశంలో సమ సమాజ స్థాపన కై పోరాడుదామని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి అరేం నరేష్, జిల్లా నాయకులు పర్శక రవి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో కామ్రేడ్ మావో జెడంగ్ 48వ వర్ధంతిని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ వెనుకబడినచైనా దేశంలో నూతన ప్రజాస్వామ్య పందా ద్వారా 20 సంవత్సరాల కాలంలోనే ఆ దేశ ప్రజలను ఐక్యం చేసి లాంగ్ మార్చ్ ద్వారా 1949లో విప్లవాన్ని సాధించి ప్రపంచ దేశాలకు కామ్రేడ్ మావో దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. కామ్రేడ్ మావో మార్గాన్ని అనుసరించి భారతదేశంలో కూడా చైనా తరహా నూతన ప్రజాస్వామ్య విప్లవం సాధించే వరకు విప్లవ పార్టీలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వివిధ సంస్కరణల పేరుతో ప్రజల పైన, కార్మిక వర్గం పైన, రైతుల పైన చేస్తున్న దాడికి వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి పోరాడమే కామ్రేడ్ మావోకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఈసం కృష్ణన్న, గడ్డం లాలయ్య, గుండాల మాజీ ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, మాదాల అశోక్, దుగ్గి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల బస్సు పాస్ మేళ



**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 9:** మండల పరిధిలోని ఇనుగాలి గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామంలోని దివ్యాంగు లకు రాయితీతో కూడిన బస్సు పాసులను మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ డి శంకర్రావు ఆధ్వర్యంలో సోమవారం అందించారు. గ్రామ కార్యదర్శి రాజ్యలక్ష్మి,మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దివ్యాంగుల బస్సు పాస్ క్యాంప్ గ్రామంలో నిర్వహించారు.ఈ క్యాంప్ లో 20 మంది దివ్యాంగులకు 50% రాయితీతో కూడిన బస్సు పాసులు అందించారు.ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం 50% రాయితీతో అందించే బస్సు పాసులను సద్వినియోగం చేసుకోవాల న్నారు.అదే విధంగా మంగళవారం రోజున మండల పరిధిలోని సఖినవీడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు దివ్యాంగులకు బస్ పాస్ క్యాంప్ నిర్వహిస్తు న్నట్లు డిపో మేనేజర్ డి శంకర్ రావు తెలియ జేశారు.సకినవీడు గ్రామ దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.

# పెద్ద గంగారంలో వైద్య శిబిరం: పేరూరు వైద్యాధికారి రహీల్

**వాజేడు సెప్టెంబర్ 9 నవభూమి :-** మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పెద్ద గంగారంలో సోమవారం ప్రాథమిక వైద్యాధికారి రహీల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యక్తులకు తగు మందులు అందజేశారు